*పైరును కాపాడి. తద్వారా హక్కదారునికి న్యాయం కలిగించడానికి కంచె పుట్టింది. కంచే చేను మేస్తే గత్యంతరం యేమిటి?*

# బైసికల్ థీవ్స్

వి. కె. విశ్వనాథ శర్మ



కోరింత దగ్గుతో బాధపడుతున్న మా పాపను డాక్టరుగారికి చూపించి హాస్పిటల్ బైటికొచ్చాను. తాళపు చెవి జేబులోంచి తీస్తూ సైకిలు స్టాండు వేసిపెట్టిన వైపు నడిచాను.

ఏదీ? ఎక్కడ నా సైకిలు? పెట్టినచోట కనబడదేం? చుట్టు ప్రక్కల అంతా వెదికాను. ప్రక్కనున్న హోటలు ముందున్న సైకిళ్ళన్నింటినీ చూశాను. జాడలేదు.

పెంటరంతా హడావిడి హడావిడిగా వుంది. జనం ఎవరి వ్యాపకంలో వాళ్ళున్నారు. చుట్టూ ఇంకో ఫర్లాంగు మేర వెదికాను. అయినా నా సైకిలు కనబడలేదు.

నా పిచ్చిగానీ. ఎవరు వేసుకుపోతారు? తాళం వేసిపెట్టినదాన్ని.

గత నాలుగైదేళ్ళలో మూడుసార్లు సైకిల్ అడ్వాన్సు తీసుకున్నా ఇంటి ఖర్చులు దాన్ని మింగి పారేశాయ్. ఇక నాలుగోసారి లాభంలేదని డబ్బు తీసుకోగానే సైకిలు షాపుకి సరాసరి వెళ్ళి షాపువాడి చేతిలో డబ్బుపెట్టి ఊపిరి తీసుకున్నాను.

కొత్త బండిని ఇంటికి తీసుకొచ్చి నిమ్మకాయలు కట్టి, ఓ కొబ్బరికాయ కొట్టిగానీ సీటు మీదికి ఎక్కలేదు. కొని ఇంకా నెలన్నా కాలేదు. బంగారంలాంటి బండి.

ఆఫీసు కెళ్ళేముందు ఓ ముప్పావుగంట సైకిల్ని తుడిచి మెరుగుపెట్టడం. మాంచి కండిషన్లో వుండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోడంలోనూ ఖర్చు పెడుతున్నాను. ఒక్క ముక్కలో దాన్ని రేసు గుర్రంలా వుంచుకుంటున్నాను.

పక్కింటి వాళ్ళు "రామంగారూ! ఐదు నిముషాల్లో మార్కెటుకి వెళ్ళొస్తాను. సైకిలొకసారి ఇవ్వరూ?" అని అడిగితే ఏదో వంక చెప్పి ఇచ్చేవాణ్ణికాను. రోడ్డుమీద ఎక్కడన్నా కంకరరాళ్ళు వత్తుగా కనబడితే సైకిలు 'కాళ్ళు' ఎక్కడ కందిపోతాయో, పేలిపోతాయోనని పెళ్లికూతుర్లా నడిపించుకు వెళ్తున్నాను.

నేను చేత్తో సంపాదించింది నోటికి సరిపోతున్నప్పటికీ, పట్టుబట్టి ఏదో వస్తువు కొన్నానంటే దాని ఆలనా పాలనా అతి శ్రద్ధగా చూసుకోవడం నా అలవాటు.

ముద్దుబిడ్డ కన్నా ముద్దుగా చూసుకుంటున్న సైకిలు. నాకు కోపంతోపాటు కంగారు ఎక్కువైపోతోంది. మా పాపే తప్పిపోయినంత బాధగా వుంది నాకు. చికాకైన మనసుతో ఇంటికిచేరి పాపను శ్రీమతికి అప్పజెప్పి పోలీసు స్టేషనుకి వెళ్ళాను.

సబిన్‌స్పెక్టరుగారి దర్శనం అందేసరికి ఓ అరగంట పట్టింది-ఆయనింకో కేసులో వుండటంవల్ల.

విషయమంతా విపులంగా చెప్పాను.

"ఫోర్ ట్వంటీ" అరిచాడు సబిన్‌స్పెక్టరు.

"ఏమిటి సార్?" ఆయన అన్న ఆ నెంబరు నన్నొక్కసారి కలవరపెట్టింది. అయోమయంగా చూస్తూ వుండిపోయాను. ఇంతలో ఒక కానిస్టేబులు వచ్చి ఎటెన్షన్‌లో నిలబడ్డాడు "ఎస్ సార్" అంటూ.

అప్పుడర్ధమయింది. కానిస్టేబుల్ చొక్కామీదున్న నెంబరు చూసిన తర్వాత.

"ఈయన సైకిలు పోయిందిట. రిపోర్టు తీసుకో. వెళ్ళి రిపోర్టు రాసివ్వండి" ఎస్. ఐ. చెప్పగానే కానిస్టేబుల్ నా వైపు తిరిగాడు.

"రండి మాస్టారూ!"

సైకిలు నెంబరు. పేరు. రంగు. ఎత్తు మొదలైన వివరాలన్నింటితో నా సైకిలు రూపాన్ని కాగితంమీద అక్షర రూపంలో వేసి రిపోర్టిచ్చాను.

కానిస్టేబుల్ రి ... ర్డును కిందినించి పైదాకా చూసి." మీ పర్మనెంటు అడ్రసు రాయండి" అన్నాడు.

రాసిచ్చి "ఎప్పుడు రమ్మంటారు సార్" అన్నాను.

"మీరు రావాల్సిన పని లేదు మేము తెలియజేస్తాంగా" అంటూ తన పనిలో నిమగ్నమయిపోయాడు కానిస్టేబుల్.

ఎందుకైనా మంచిదని మళ్ళీ ఎస్. ఐ రూమ్ లోకి వెళ్ళి ఒక సమస్కారం పారేసి దిగులుగా స్టేషను బైటికి నడిచాను.

నడుస్తున్నానన్న మాటేగానీ. నా కళ్ళకు పరిసరాలు కనబడటంలేదు. నా సైకిలు తళతళ మెరుస్తూ నా కళ్ళలో మెదుల్తోంది.

---

# అలహాబాద్ బ్యాంక్‌లో నా డబుల్ డిపాజిట్ రెండింతల లాభాన్ని ఇస్తుంది


## అంటే నా డబ్బు రెండు విధాలుగా పెరుగుతుంది :

అది నిజం, అలహాబాద్ బ్యాంక్ యొక్క డబుల్ డిపాజిట్ రెండింతల లాభాన్ని కల్గిస్తుంది. నేను చాలా వడ్డీని సంపాదించాను. ప్రతి క్వార్టరు యొక్క వడ్డీ నా అసలు మొత్తానికి కలుపబడుతుంది. అందువలన రాబోయే క్వార్టరులో ఎక్కువ డబ్బుపై వడ్డీ కట్టబడుతుంది.

మరియు నేను 8 సం॥లకు డిపాజిట్ చేసినట్లయితే నా అసలు మొత్తం రెండింతలకు పైగా అవుతుంది.

* డిపాజిట్ చేయడానికి గరిష్ఠ పరిమితి 10 సం॥లు, 1000 రూ గుణకాల్లో
* బ్యాంక్ డిపాజిట్‌పై మరియు నిర్ధారిత పెట్టుబడులతో వచ్చే వడ్డీ సం॥ రూ 3000 వరకు ఆదాయపన్నునుండి మినహాయింపు.
* మరియు బ్యాంక్ డిపాజిట్లు, నిర్ధారిత పెట్టుబడులు రూ 1,50,000 వరకు సంపద పన్నునుండి మినహాయింపు.
* ప్రతి సం॥ ఆర్జించిన వడ్డీకి సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది.


అలహాబాద్ బ్యాంకును మీ పొదుపు మొత్తాలను రెండింతల లాభంగా మార్చనివ్వండి. వివరాలకొరకు దగ్గరలోవున్న బ్రాంచిని దర్శించండి.





అలహాబాద్ బ్యాంక్

మీ స్వంత బ్యాంకు

(గవర్నమెంటు ఆఫ్ ఇండియావారి సంస్థ)




ఆ రోజలా నాకేం చేయబుద్ధి కాలేదు. ఆఫీసుక్కూడా సెలవు పెట్టాను. ఏకంగా సైకిలు పోయిన సెంటరుకి వెళ్ళాను. వచ్చే పోయేవాళ్ళ సైకిళ్ళని ఇంతింత కళ్ళతో పరీక్షగా చూస్తున్నాను.

అలా అక్కడ తచ్చాడుతూ ఎంతసేపు గడిపానో తెలీదుగాని "ఒరేయ్ రాముం!" అనే పిలుపుతోపాటు నా భుజం మీద చెయ్యి పడటంతో వులికిపాటుతో అటు తిరిగాను.

నా స్నేహితుడు నారాయణ

"ఏంట్రా ఇక్కడ తిరుగుతున్నావ్ ఆఫీసుకి తగలడలా?"

విషయం వివరించాను.

"అరె! కొని నెలకూడా కాలేదు ఎవడు పొట్టనెట్టుకు వెళ్ళాడ్రా? ఇంతకీ పోలీసు రిపోర్టిచ్చావా?"

చెప్పాను.

నారాయణ దీర్ఘాలోచనలో పడ్డాడు. కొద్దిసేపటి తర్వాత వాడే మొదలెట్టాడు

"సైకిళ్ళకి, గడియారాలకీ, రేడియో

---

సెనగపూరైక దొడగిన

చిన్నదాన

**చిలుకయెుక్కటి వ్రాలె నా**

మలుపునందు

---

లకీ దేని దొంగలు దానికే వున్నార్ట. గడియారాల దొంగ రేడియోగానీ, రేడియో దొంగ సైకిలుగానీ ముట్టుకోరట."

"నీకెట్టా తెలుసు?"

"మావాడొకడున్నాడులే వాడు కొంతకాలం ఐ.డి. పార్టీలో పన్జేశాడు. వాడే చెప్పాడు ఇవన్నీ."

"మీ వాణ్ణి పట్టుకుంటే మన సైకిలు దొరుకుతుందంటావా?" ఆశగా, ఆత్రంగా అడిగాను.

"ట్రై చేద్దాం. నువ్వు దిగులుపడకు నేను సాయంత్రం కలుస్తా మళ్ళీ. బజార్లో పనుంది." అంటూ వాడు వెళ్ళిపోయాడు.

నారాయణ చెప్పిన మాటలే నా చెవుల్లో సుళ్ళు తిరుగుతున్నాయి. సైకిలు దొరికితే చాలు. ఒక పదై ఖర్చయినా సరే

సందెవేళ వీధిలైట్లు వెలగ్గానే ఇంటికి బయల్దేరాను.

* * *

"మా వాడు ఎంక్వాయిరీ చేశాడ్రా.

లాభం లేదట." రాత్రి ఎనిమిదింటి వేళ నారాయణ చావు కబురు చల్లగా చెప్పాడు.

"నీ సైకిలే నువ్వు కావాలనుకోకుండా వుంటే, ఏదో సైకిలు దొరికినా చాలనుకుంటే ఒక వుపాయం వుంది." వాడే అందుకున్నాడు. మళ్ళీ.

"ఏవిటది?"

"పోలీసుల దగర ఎన్నో సైకిళ్ళుంటాయిట. నువ్వు చెయ్యవలసిందల్లా ఏదో ఒకటి ఇప్పించమని చెప్పటమే."

"పోన్లే! అది దక్కినా చాలు" కొంచెం వుత్సాహం వచ్చింది నాలో.

"అయితే నువ్వు ఒక ఏభయ్యో అరవయ్యో తగలెయ్యాల్సుంటుంది వాళ్ళకి."

మళ్ళీ నీరు కారిపోయాను. ప్రభుత్వోద్యోగులు, అందునా రక్షకభటులు అలా అడిగి తీసుకుంటారా! అని ఆశ్చర్యం వేసింది.

"తొందరెందుకు. నాల్రోజులు చూడు. అదృష్టవశాత్తూ దొరికితే బాధలేదు. లేకపోతే వాళ్ళకు అడిగింది సమర్పించి సెకండ్ హాండ్ తెచ్చుకోటాన్ని మించిన గత్యంతరం లేదు. తర్వాత నీ ఇష్టం" అంటూ నిష్క్రమించాడు నారాయణ.

ఆ తర్వాత మూడు రోజులూ నా స్నేహితుల్తో, సన్నిహితుల్తో చెప్పి ప్రయత్నించాను. సైకిలు షాపులన్నీ గాలించి నా బండి వివరాలన్నీ వాళ్ళ కిచ్చాను.

దేవుడిమీద నమ్మకమున్న వాళ్ళలో నేనూ ఒకణ్ణి కాబట్టి సైకిలు దొరికితే ఐదు కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నాను.

ఇంకో రెండ్రోజులు గడిచింది. పోలీసు స్టేషనుకి రోజులో ఏదో ఒక పూట వెళ్ళి వస్తున్నాను.

మరో మూడ్రోజుల తర్వాత ఇక లాభం లేదని సెకండ్ హేండయినా ఇప్పించమని చెబుదామని పోలీసు స్టేషను వైపు బెల్దేరాను.

నారాయణ చెప్పినట్లే డెభ్భై అయిదు అడిగాడు కానిస్టేబుల్. కొంచెం బేరమాడి అరవైలోకి తీసుకొచ్చాను.

వాళ్ళిచ్చిన సెకండ్‌హాండ్ సైకిలు తీసుకుని సైకిలు షాపుకి వెళ్ళాను.

విరిగిపోయిన రిమ్ములు, లూజుగా వున్న చైను దగ్గరుంచి బాగుచేయించాను. ఫ్రేము మీద మరీ పెయింటు పోవటంవల్ల అది పూర్తిగా ఇనపముక్కల్లే కనబడుతోంది.

"పెయింటు కొట్టేదా సార్?" అడిగాడు సైకిల్‌షాపు వాడు.

"ఇప్పుడొద్దుగానీ సీటు బిగించు" అని సీటుని అటూ, యిటూ కదుపుతూ కిందికి వంగాను.

సీటుక్రింద ఫ్రేముమీది నెంబరు చూసి అదిరిపడ్డాను. అది నా సైకిలు నెంబరే. పొరబడ్డానేమోనని జేబులోంచి డైరీ తీసి చూసుకున్నాను.

సందేహం లేదు. అది నా సైకిలు నెంబరే. ఎంత మోసం?

"సైకిలు దొంగలకీ పోలీసులకీ ఏదో లాలూచీ వుంటుందిటలే." ఆ రోజు సాయంత్రం కలిసిన నారాయణ చెప్పిన మాటలు చాలా సేపు నన్ను మూగవాణ్ణి చేసేశాయి.

KANTA CHAP

సంక్రాంతి పండుగ సందర్భములో
బోంబే డైయింగ్ వారి పోలిస్టరు సూటింగ్స్, షర్టింగ్స్ జార్జెటు చీరెలు, పిలామెంటు చీరెలు, డ్రెస్ ప్యాబ్రిక్సులు సరిక్రొత్త డిజైన్లకై దయచేయండి.

బోంబే డైయింగ్ షో రూం
శ్రీ లక్ష్మి కొత్తగూడెం.

మీ అందరి అభిమానాన్ని చూరగొన్న...
వాసిరెడ్డి సీతాదేవి...
సి. ఆనందారామం...
పరిమళా సోమేశ్వర్...
యద్దనపూడి-
సులోచనారాణి...
మాదిరెడ్డి సులోచన...
ఎన్. ఆర్. నంది...
ఆదివిష్ణు...
మొదలగు
ప్రముఖుల రచనలతో...
ఆఫ్‌సెట్ ముఖ చిత్రంతో...
1/4 డెమ్మీసైజులో... 52. పేజీలతో...
సరికొత్త పంథాలో వస్తోంది!
వెల: 0-75 పైసలు
జ్యోతి వారపత్రిక
జ్యోతి వారపత్రిక
P.B.No.387, చెట్లబజార్, గవర్నర్‌పేట, విజయవాడ-2.
ఫోన్: 76770, ఎక్స్‌టెన్షన్-2.
DIMPLE